THE ANDHRA PATRIKA - MADRAS

Reg No M 1118 6 పేజీలు వెల 1 అణా.

కడపలో రాయలసీమ ప్రజాపరిషత్తు సమావేశం: ప్రముఖుల ఉపన్యాసాలు

—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

సంపుటం 40 సంచిక 316 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO గురువారము 18-2-1954

కాకినాడ గానసభ స్వర్ణోత్సవంలో కవిసన్మానం: వేదులవారి కవితపై పలువుర ప్రశంస

—6 వ పేజీ

కృష్ణా ప్రాజెక్టుపై అంత్యనిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వానిదే

ప్రజాసభలో ప్రశ్నలకు నీటిపారుదల శాఖ ఉపమంత్రి జవాబు

ద్వితీయ ప్రణాళికలో చేరే ప్రాజెక్టుల పరిశీలన జరుగుతున్నట్లు శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రాల ప్రభుత్వాలు సందిగ్ధంలో ప్రాజెక్టును గురించిన తమ నివేదికలను ఈ నెల లోపుగా సమర్పించగలవని తాము భావిస్తున్నట్లు కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖల డిప్యూటీమంత్రి శ్రీ జైసుఖలాల్ హైథీ నేడు పార్లమెంటు ప్రజాసభలో శ్రీ కె రఘురామయ్య వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

రాష్ట్రపతి తమ ఉపన్యాసంలో కృష్ణానది ప్రాజెక్టులను గురించి కొంత స్పృశించినట్లున్నారు. దాని అర్థం ఏమిటో వివరించవలసిందని శ్రీ రఘురామయ్య డిప్యూటీ మంత్రిని ప్రశ్నించారు.

"ఆ విషయం కృష్ణా ప్రాజెక్టు ప్రాజెక్టుకు సంబంధించింది" అని డిప్యూటీమంత్రి శ్రీ హాథీ సమాధానం చెప్పారు

తాము కృష్ణా ప్రాజెక్టు గురించి ఖోస్లా కమిటీ వారి నివేదికను చూచిన అనంతరంగూడా కేంద్ర ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టుమీద్దే ఆలోచిస్తోందా? నందికొండప్రాజెక్టును గురించి ఖోస్లా కమిటీ చేసిన సిఫార్సులను కేంద్ర, ఈ కృష్ణా ప్రాజెక్టు కేంద్రం ఆమోదిస్తున్నదా? అని శ్రీ రఘురామయ్య ఇంకో ప్రశ్న వేశారు

శ్రీ హాథీ ఈ సందర్భంలో కల్పించుకొని "అందులోవున్న ఉద్దేశం అదికాదు. పొనిచుకుమిమన్నవారు తమ పదికి సంబంధించిపెట్టిన్న ప్రాజెక్టులోను ఇదిగూడా వుంది. ఖోస్లా కమిటీ వారు నీటివిగూర్చి మరికొంతపరిశీలన జరిపించవలసి వున్నదని యీ ప్రాజెక్టులతో సంబంధంవున్న రాష్ట్రాల ప్రభుత్వాలచేత ఆ పరిశీలనను జరిపించవలసిందని సూచించారు. ఇప్పుడు ఆ పరిశీలనలు పూర్తిఅయినాయి. ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు యీ పరిశీలనమగూర్చి పంపే నివేదికలను కేంద్రంపరిశీలిస్తుంది" అని సమాధానం చెప్పారు.

అంతేగాక, యీ నివేదికలు యీ విషయంలో అభిప్రాయాలేమీ కావని, వాటిల్లోని అంశాలను కేంద్రంఅంగీకరించాలనిగూడా ఎక్కడా లేదనిగూడా డిప్యూటీ మంత్రి శ్రీ హాథీ అన్నారు

రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టులు

ఇదేవధిలో ఇంకోసభ్యుడు చేసిన ప్రశ్నకు సమాధానంయిస్తూ పాలింగ్ కమిషన్ రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏయే ప్రాజెక్టులను చేర్చాలో ఇంకా పరిశీలన చేసి నిర్ణయాలకు రాలేదని ప్లానింగుమంత్రి శ్రీ నందా సమాధానం చెప్పారు "మొదటి పంచవర్షప్రణాళికలో చేర్చేందు నిమిత్తం ఆలోచించిన స్కీము కొన్ని చేర్చబడక అట్లాగే వున్నాయి ఇప్పుడు అట్టి స్కీముల జాబితాలను అందజేయవలసిందని అన్ని రాష్ట్రాలవారిని కోరివున్నాం" అని గూడా ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషనువారు ఇప్పుడు రెండో పంచవర్ష ప్రణాళికను గూర్చి సమగ్రమైన పని చేస్తున్నారని త్వరలో వారి నిర్ణయాలు ప్రకటితం కాగలవనిగూడా శ్రీ నందా ఈసందర్భంలో వ్యక్తంచేశారు "ఇరిగేషన్, విద్యుత్ శక్తి మొదలైన స్కీముల విషయంలో వివిధరాష్ట్రాలు వాటివాటి ప్రతిపాదనలు ఏమిటో, వాటిని పంపవలసిందిగా కోరివున్నాం ఈ ప్రతిపాదనలు చేరిన అనంతరం వీటిని పరిశీలించడానికి ఒక స్పెషల్ కమిటీని నియమించడం జరుగుతుంది" అని ఆయన ఈప్రశ్నకు ప్రత్యుత్తరం ఇస్తున్న సందర్భంలో వ్యక్తంచేశారు.

స్వచ్ఛభారత్ ఉద్యమం

సేవక సమాజానికి వినోబా సూచన

గయా, ఫిబ్రవరి 16 భారత సేవక సమాజం "స్వచ్ఛభారత్" ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆచార్య వినోబా పై సమాజంవారికి సూచించినట్లు తెలుస్తున్నది

భారత సేవక సమాజం బీహార్ శాఖ ఆర్గనైజరు కాపెల్ కె డి పరంజపే గయకు వచ్చి ఆచార్యావినోబాను ఆత్మాలోగ్రామంలో కలుసుకొని, సమాజ కార్యక్రమాన్ని గూర్చి చర్చించారు ఈ సందర్భంలో ఆచార్య వినోబా, తుయనకు జిల్లాలో పటణాల్లో గ్రామాల్లోను పల్లె పారిశుద్ధ్యం అవసరమని, అట్టి కార్యక్రమానికి ఈ సమాజం ముందు పూనుకోవడం అవసరమని సూచించారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా గూడా ప్రారంభించాలని సూచించారు.

ఆస్ట్రియా సమస్యమీద కూడా ప్రతిష్టంభన

తన పరతులను తొలగించడానికి మాలటోవ్ నిరాకరణ

బెర్లిన్, ఫిబ్రవరి 16 - నేడు అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ఇక్కడ ఆస్ట్రియా సమస్యపై జరిపిన చర్చలు ఎంతమాత్రము ఫలప్రదం లేదని బ్రిటిష్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. జర్మనీ ఒప్పందం కుదిరేవరకూ ఆస్ట్రియాలో కూడా అగ్రరాజ్యాల అక్రమణ సేనలు ఉండాలనేదే సమస్య కొత్త పరతులను ఉపసంహరించుకోవలసిందని మాలటోవ్ను పశ్చిమ రాజ్య ప్రతినిధులు ఎంతో ఒత్తిడిచేశారు కాని ఫలితం లేకపోయింది. సమావేశపు చివరిరోజయిన గురువారంనాడుకూడా ఈ విషయమై చర్చించాలని విదేశాంగ మంత్రులు నిశ్చయించారు.

ఆస్ట్రియా ఒడంబడిక సుసాధ్యమైనదాన్ని ఏవిధమయిన కూర్పులూ కోరకుండా ప్రస్తుతం ఉన్నరూపంలో పూర్తి అంగీకరిస్తామని పశ్చిమ రాజ్యమంత్రులు, ఆస్ట్రియా విదేశాంగమంత్రి, చెప్పారు. కాని మాలటోవ్ జర్మనీ ఒప్పందం కుదిరేవరకూ అక్రమణసేనలుండాలనీ, ఆస్ట్రియా తన భూభాగంలో విదేశాలకు స్థావరా లివ్వవనీ, హామీ యివ్వాలనీ గత యుద్ధంలో జర్మనీతో పోరాడిన విదేశాలమీదయూ కక్షగట్టేది లేదన్న హామీ కూడా ఇవ్వాలనీ ప్రతిపాదించారు

ఇదివరకు ఈ సుసాధ్యాదానాన్ని తిరస్కరించడానికి పశ్చిమరాజ్యాలు అంగీకరించలేదు ఆర్థికపరతుల విషయమై ఆస్ట్రియా ప్రతినిధులు తీరాలు పెట్టారు

అయితే 1955 సం॥ లోపుగా అగ్రరాజ్యాలు తిరిగి సమావేశమై ఆస్ట్రియా ఒప్పందం, పనుల ఉపసంహరణను గురించి చర్చించాలని మాలటోవ్ సూచించాడు

నిన్నటి సమావేశంలో మాలటోవ్ తన యూరప్ రక్షణపథకంలో కొద్ది మార్పులు చేయటానికి అంగీకరించారు అభిలయూరప్ రక్షణ వ్యవస్థలో అమెరికా, కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు శాశ్వత హోదాలో ఉండాలన్న ప్రతిపాదనను ఆయన వదులుకున్నారు కాని ఆ ప్రతిపాదనకు పశ్చిమ రాజ్యాలు అంగీకరించలేదు

మాలటోవ్ పరతులలో జర్మనీతో పోరాడిన విదేశం మీద నూ ఆస్ట్రియా కక్షకట్టరాదన్న పరతును కూడా ఆస్ట్రియా ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది

కొరియా సమస్యను చర్చించే నిమిత్తం జెనీవాలో అసియా రాజ్యాల సభను పశ్చిమ రాజ్యాలు కోరినట్లు వాలను అగ్రరాజ్యాలే ఆహ్వానించాలా లేక, మాలటోవ్ కోరుతున్నట్లు చైనాతో సహా అగ్రరాజ్యాలు కలిసి ఆహ్వానించాలా అన్న విషయమై నేడు చర్చజరిగింది కాని ఎవ్వరూ తమ వైఖరిని మార్చుకోలేదు.

రాష్ట్రాలలో ఎగువ సభల భవిష్యత్తు

వచ్చే ఎన్నికలలోగా నిర్ణయం కాగలదని రాజ్యసభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: రాష్ట్రాలలో ఎగువసభలను అంటే శాసనమండళ్ళను రద్దుచేయడాన్ని గూర్చి భారతప్రభుత్వం ఆలోచిస్తుందని, అయితే 1956 కాకా సంగతిని గూర్చి అంతగా ఎత్తుకోదని హోంమంత్రి డా॥ కట్జూ నేడు పార్లమెంటు రాజ్యసభలో పేర్కొన్నారు

బొంబాయి శాసనసభవారు ఆ రాష్ట్రంలో ఎగువసభ అవసరమని దాన్ని రద్దు చేయడం మంచిదని తీర్మానించినట్లున్నారు వీరి ఈ తీర్మానం గతవారంలో కేంద్ర భారతప్రభుత్వానికి అందినట్లున్నట్లు డిప్యూటి హోంమంత్రి శ్రీ బి ఎన్ దాతార్ సభవారికి తెలియజేశారు ఇప్పుడు బొంబాయిరాష్ట్ర శాసనసభ చేసినట్లు ఇతర రాష్ట్రాలు ఇంకా ఏమన్నా ఇటువంటి తీర్మానాలను చేస్తాయేమో చూడాలి అయితే ఇప్పటికి ఈ సంవత్సరాలకాలం గడిచేదాకా వేచి వుండి 1956 లో అది పూర్తిఅయిన అనంతరం ఈ సంగతిని గూర్చి ఆలోచించడం మంచిదని ప్రభుత్వం భావిస్తున్నది దేశంలో తిరిగి ఎన్నికలు జరపవలసిన కాలం వచ్చినప్పుడు ఈ వ్యవహారాన్ని గూర్చి భారతప్రభుత్వం ఆలోచిస్తుంది అని హోంమంత్రి సమాధానం చెప్పారు.

బొగ్గుగనుల అభివృద్ధికి 5¾ కోట్లు

కొత్తగూడెంలో జగత్యాని గారి ఉద్ఘాటన

కొత్తగూడెం, ఫిబ్రవరి 17: బొగ్గుగనులలో అభివృద్ధి ప్రణాళికల క్రింద ఈయేడు 5¾ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టనున్నట్లు సింగరేణి గనుల డైరెక్టరు టి యం జగత్యానీగారు ఇవాళ ఇక్కడ పత్రికా విలేకర్లతో ముచ్చటిస్తూ ఉద్ఘాటించారు.

అనివార్యమైన కారణాలవల్ల ఆ మధ్య వాయిదాపడిన డైరెక్టర్ బోర్డు సమావేశానికి హాజరగుటకై సింగరేణి గనుల డైరెక్టర్లు యం ఆర్ పత్రీ, కె టాపాడు, టి యం జగత్యానీగారు బొగ్గు కార్యదర్శి ద్వారకా ప్రసాదుగారితో సహా నిన్న టి దినం ఇక్కడికి వచ్చారు

ఆర్థిక ఇబ్బందులవల్ల ప్రస్తుతానికి కొడ్లపనికి ప్రాముఖ్యతనివ్వడం లేదనీ, గనులలో పనిచేసే ప్రతి కార్మికునికి గృహవసతి చూపడం ప్రభుత్వం కర్తవ్యంగా నిశ్చయించుకొన్నామనీ తూడ జగత్యానీగారు విలేఖర్లతో చెప్పారు.

మేనేజర్లు చెరి, వర్గండికర్ గార్లు వెంటరాగా ఈ డైరెక్టర్ బృందం గనులచుట్టూ వెళ్లి చూచివచ్చారు తిరువాంకూరు సహకార భవనానికి గూడ వెళ్లి చూచారు. అక్కడ సహకార సంఘగౌరవ కార్యదర్శి కాలకృష్ణగారు వీరికి స్వాగతమిచ్చారు. స్వ వి

కుంభమేళా గలభాలో ఎడబాటైన దంపతులు

గామంలో కలుసుకొన్న వైనం

కేశూనరాయ్, ఫిబ్రవరి 16: కుంభమేళాలో మూడువందల పైచిలుకు మంది మరణానికి కారణమైన విషాద సంఘటన జరిగిన ఈ వారికి రెండవ ఒక వృద్ధదంపతులు ఒకరికొకరు కనపడకుండా తప్పిపోయారు వృద్ధుడు భార్యకోసం సంధ్యనగరంలో 8 రోజులు కాళ్ళుఅరిగేటట్టు తిరిగి వెతికాడు కాని ఆమె జాడ దొరకలేదు ఇక లాభంలేదని గంపెడు దుఃఖం వెతిని మనుకొని, కళ్ళ నీళు పెట్టుకొని వృద్ధుడు ఇంటికి చేరాడు ఆతిథ్యతిని గంటలకే ఆమె హడావుడిగా గోల్లు మంటూ ఇంటికివచ్చింది తీరా ఒకరి నొకరు చూసుకొని ఆశ్చర్యంతో ఆనందబాష్పాలు కార్చారు పుండికనగర్ లో ఆమెకూడా ఆయనకోసం వెతికి వేసారి ఆశ వదులుకొన్నపట అలహాబాదునుంచి ఉభయులూ ఒకే రైలులో వచ్చారటకూడా

కడపపట్టణ నీటిసరఫరా అభివృద్ధి ప్రణాళికకు ప్రభుత్వ సహాయం

ఒకవంతు అప్పు, మూడువంతులు గ్రాంటుగ ఇప్పించాలని మంత్రులకు మున్సిపాలిటీ విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 17: రాయలసీమ ప్రజాపరిషత్తు మహాసభ సందర్భంలో యిక్కడికి వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ [illegible] స్థానిక సంస్థల పరిపాలనా మంత్రి శ్రీ టి తిమ్మారెడ్డిగారికి, రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి పంటయ్యగారికి స్థానిక పురపాలక సంఘంవారు ఉమ్మడిగా స్వాగతపత్రం సమర్పిస్తు, పట్టణ నీటి సరఫరా అభివృద్ధి ప్రణాళికను అందజేయబడిన 11¾ లక్షల రూపాయలో నాలుగోవంతు అప్పుగాను, మిగతా మూడువంతులు గ్రాంటుగాను మంజూరు చేయాలని అర్థించారు.

స్వాగత పత్రంలో తమ కోర్కెలు ఉపపాదించారు

"కడప మున్సిపాలిటీ అవాది పంపులలో నీరటి ఈ వాటిక ప్రాచీన జ్ఞాపక చిహ్నముగా మారుమూలని పట్టణమగు కడప ప్రజాభివృద్ధిలో లోటు లేదుగాని, పురవీధుల యందుగాని, ప్రజా సౌకర్యములయందుగాని ప్రశంసనీయమైన మార్పు కలుగలేదు. ఇందుకు మూలకారణము ఆర్థికలోపము అద్భుతలోపము. మీరెల్లరూ యీ నీరు వాసులగుటచే మా పురమునకు గల లోపములు మీకు తెలియనివిగావు

నూతన రాష్ట్రము కనీస డబ్బు యిచ్చింది ఎక్కువగా ఉన్నదని మేము గ్రహించియు, విధిలేక ప్రభుత్వసహాయము కోరుతున్నాము. ప్రభుత్వసౌహార్దమును వహించిన మీరుతప్పక కూడా యాదుర్దశను గ్రహించి, సహాయపడెదరని ఆశిస్తున్నాము

పట్టణమందలి త్రోసుడునీటి కొట్టులు 50 పంపిరములు వాటివి తుప్పుపట్టి పగిలి పాడైపోతున్నవి. ఒత్తిడి కొంతమాత్రము ఓర్వలేకుండ ఉన్నవి వీధులలో కొత్తగొట్టములు వేయుట, దిజర్వాయరు నిర్మించుట అత్యవసరము. ఇందులకు 11 లక్షల 25 వేల రూపాయలు అందజేయబడింది కాబట్టి యీ మొత్తములో జాలుగల భాగము అప్పుగాను మిగిలిన మూడుభాగములు నిరపేక్షముగను ద్రవ్య సహాయము చేసి తోడ్పడవలెను ఈ స్కీముకు అనులపరచిన రెండవ మున్సిపాలిటికి సంవత్సరమునకు 69 వేల రూపాయలు మిగులును, ఆ మిగులద్రవ్యముతో బుణము తీర్చగలము అని విన్నవించుకొంటున్నాము"

స్థానిక సంస్థలలోని ద్వంద్వ పరిపాలనా విధానాన్ని తొలగించుటకు రత్నసభాపతి మొదలియార్ కమిటీ శిఫార్సులను అమలుజరుపవలెనని గూడా యీ స్వాగతపత్రంలో మంత్రులకు విజ్ఞప్తిచేశారు

విశాఖపట్నంలో హైకోర్టుకు వసతి సౌకర్యాలపరిశీలన

ప్రభుత్వానికి చీఫ్ సెక్రటరీ నివేదిక

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

వాల్తేరు, ఫిబ్రవరి 17: విశాఖపట్నంలో హైకోర్టును ఏర్పాటు చేయుటకుగల ధనబాలు, తదితర సౌకర్యాలనుగురించి, గవర్నరు చేసిన కోరికలలో ఉండుటకుగల వసతిగురించి, రాష్ట్రప్రభుత్వానికి నివేదిక పంపుతానని, చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు, మా విలేఖరితో అన్నారు

హైకోర్టు నెలకొల్పుటకు ఎంచిన భవనాలలో, ప్రస్తుతంఉన్న ఆఫీసులను ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంగూడా నివేదికలో తెలుపబడునని తెలుస్తున్నది

శ్రీ పుల్లారెడ్డిగారి నివేదిక, అందిన తర్వాతనే, ప్రభుత్వం, తుదినిర్ణయం తీసుకొంటుంది

హైకోర్టు యిక్కడ యేర్పాటుకావే పందర్భంలో, న్యాయవాదులకు మద్రాసునుంచి వచ్చేతదితర ఉద్యోగులకు గృహవసతి సౌకర్యాలనివిషయం దృష్టిలో లేకపోలేదు అని ఒక ప్రశ్నకు శ్రీ పుల్లారెడ్డిగారు సమాధానంచెప్పారు.

రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖ మంత్రి శ్రీ టి విశ్వనాథం గారు, చీఫ్ సెక్రటరీ పుల్లారెడ్డి, జిల్లా కలెక్టరు కె సి ఎల్. స్వీన్ జిల్లా పెషన్స్జడ్జి వి కె ఎం రాఘవాచార్యులుగారలతో కలసి రోమ, మంగళవారములలో యిక్కడ చాలా భవనాలు చూచారు

హైకోర్టుకల్లా జ్యూడిషియల్ ఆఫీసులతో పాటు మునిళాలపైన కలెక్టరేట్ భవనంలో యేర్పాటు చేయబడుతుందని కలెక్టరుఆఫీసు, యిప్పుడు జ్యూడిషియల్ ఆఫీసులున్న భవనంలోకి మార్చబడుతుందని తెలుస్తున్నది కలెక్టరు కార్యాలయంలో బార్ ఫేంబరుగూడా యేర్పాటు చేయబడుతుంది.

న్యాయశాఖమంత్రి శ్రీ టి విశ్వనాథం, చీఫ్ సెక్రటరీ పుల్లారెడ్డిగారు, స్థానిక న్యాయవాదులన్నలకలుసుకొని, వారి విన్నపాలు విన్నారు

పాధ్యమైనంతవరకూ యిక్కడి ఆఫీసులను జిల్లాలో యితరచోట్లకు మార్చడం జరగదని శ్రీ విశ్వనాథం గారు న్యాయశాఖామంత్రి హోదాలో యిచ్చినట్లు తెలిసినది

తిరుపతి విశ్వవిద్యాలయం

ఈనెల 25 వ ఉపసంఘ నివేదిక

కర్నూలు, ఫిబ్రవరి 17: తిరుపతిలో విశ్వవిద్యాలయం నెలకొల్పే విషయం పరిశీలించడానికి నియమించబడిన ఇద్దరు సభ్యుల సంఘంవారు ఈ నెల 25 న తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించుతారు

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎమ్. గోవిందరాజులు నాయుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాల ప్రధానాచార్యుడు శ్రీ రంగధామరావు గారలు ఈ సంఘ సభ్యులు.

ఈ సంఘంవారు త్వరలో తిరుపతి వెళ్లి కొత్త విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి అక్కడి గల సౌకర్యాలు పరిశీలిస్తారని అనుకుంటున్నారు

విద్యాశాఖమంత్రి చెప్పిన మాటల మీద ఈ విశ్వవిద్యాలయం వచ్చే జూన్ నెలనాటికి ఏర్పడవలసి ఉన్నది. కాబట్టి అవసరమైతే ఇందుకుగాను శాసనసభ ఏప్రిల్ నెలలో సమావేశం కావచ్చు బడ్జెట్ పై చర్చ పూర్తి అయిన తరువాత ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి అవసరమైన బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టబడగలదు.

(స్వ వి)

ఒరిస్సా శాసనసభ

(స్వకీయ విలేఖరి)

కటక్, ఫిబ్రవరి 17: శ్రీ పూసపాటి మహారాజ్యమి రాజాగారిని గవర్నరుగా నియమించినందులకు అభ్యర్థులు మూకుమ్మడిగా, ఒరిస్సా శాసనసభలోని అన్ని ప్రతిపక్షాల సభ్యులు యివాళ శాసనసభకు హాజరుకాలేదు.

శాసనసభ బడ్జెట్ సమావేశం ఇవాళ ప్రారంభమైంది

ప్రతిపక్షనాయకుడు శ్రీ శ్రీధాకర్ సుపార్కర్, ప్రతిపక్షాలు యీ దర్యం యెందుకుతీసుకొన్నదీ వివరంగా తెలుపుతూ ఒక ప్రకటనచేస్తానని మా విలేఖరితో చెప్పారు.

అస్సాం సమస్యమీద సుప్రీంకోర్టు తీర్పు

మద్రాసు ఆంధ్ర ప్రభుత్వాల పరిశీలన

కర్నూలు, ఫిబ్రవరి 16: 1949 లో అమలు జరుపబడిన మద్రాసురాష్ట్ర విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థల స్వాధీనాధికార ప్రదాన చట్టం చెల్లదని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పినందున, ఆ చట్టంలోని లోపాలను సవరించడానికి తీసుకొనదగు చర్యలను గురించి మద్రాసు, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం ఆలోచిస్తున్నవి గవర్నరు జనరలు ఈ చట్టాన్ని ఆమోదించే అధికారం శాసనసభకు ఇవ్వలేదనే కారణంవల్ల సుప్రీంకోర్టు ఈ చట్టం చెల్లదని తీర్పు చెప్పింది

సుప్రీంకోర్టులోని రాజ్యాంగ వ్యవహారాల పరిశీలక న్యాయ స్థానవిభాగంవారు ఈ చట్టంగురించి ఇచ్చిన తీర్పుయొక్క ప్రతి కొరకు ఆంధ్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

(పి టి ఐ)

కనీస వేతనాల బిల్లు

ప్రజాసభలో గిరిగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: త్వరలో పార్లమెంటు తిరిగి కనీస వేతనాల బిలును ప్రతిపాదించాలా అక్కర్లేదా అన్నవిషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కార్మిక మంత్రి గిరిగారు నేడు పార్లమెంటులో శ్రీమతి రేణుకాదేవీప్రసన్న ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు

ఈ బిల్లు కిందటిసారి ప్రతిపాదించబడ్డది కాని, చర్చ జరక్కుండా పార్లమెంటు వర్షాకాలం వచ్చింది.

విద్యుచ్ఛక్తిసప్లయి సంస్థల స్వాధీన చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు

మద్రాసు ఆంధ్ర ప్రభుత్వాల పరిశీలన

కర్నూలు, ఫిబ్రవరి 16: 1949 లో అమలు జరుపబడిన మద్రాసురాష్ట్ర విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థల స్వాధీనాధికార ప్రదాన చట్టం చెల్లదని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పినందున, ఆ చట్టంలోని లోపాలను సవరించడానికి తీసుకొనదగు చర్యలను గురించి మద్రాసు, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం ఆలోచిస్తున్నవి గవర్నరు జనరలు ఈ చట్టాన్ని ఆమోదించే అధికారం శాసనసభకు ఇవ్వలేదనే కారణంవల్ల సుప్రీంకోర్టు ఈ చట్టం చెల్లదని తీర్పు చెప్పింది

ఆంధ్రరాష్ట్రం విద్యుదుత్పత్తి సరఫరా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది మరికొన్నింటిని స్వాధీనం చేసుకోవలసి ఆంధ్ర, మద్రాసురాష్ట్ర ప్రభుత్వాలు పిడ్డంగా ఉన్నవి ఇప్పుడు చెల్లదని తీర్పు చెప్పబడిన చట్టం వంటి మరొక చట్టాన్ని రూపొందించే విషయం ఈ రెండు ప్రభుత్వాల పరిశీలనలో నున్నట్లు తెలుస్తున్నది

సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ఈ రెండు రాష్ట్రాలకు వర్తిస్తుంది కనుక దానిని పరిశీలించడానికి రెండు రాష్ట్రాలు కలసి చర్యలు తీసుకోవాలని భావించబడుతున్నట్లు నేడు ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

గఫార్ఖాన్‌కు పంజాబ్ రప్పించుటలో పూర్తి స్వేచ్ఛ

—కొన్ని నిర్బంధాల సడలింపు

కరాచీ, ఫిబ్రవరి 16: పాకిస్థాన్ పంజాబులో ఎక్కడనిగబడితే అక్కడకు పోయేందుకు వీలు కల్పిస్తూ, ఖాన్ అబ్దుల్ ఖాన్ మీద అదివరకు పుంచిన అన్ని నిర్బంధాలను తొలగిస్తూ పాకిస్థాన్ ప్రధానమంత్రి ఉత్తర్వులు జారీచేశారు అయితే ఆయన పంజాబ్ను దాటిమాత్రం పోరాదన్న నిర్బంధాన్ని మాత్రం సడలించలేదు

ఖాన్ అబ్దుల్ ఖాన్ దూరదేశాలకు వున్నవారిని అందరిని ఇకముందు చూడదచ్చునని, ఇష్టం వచ్చి వారితో ఉత్తరప్రత్యుత్తరాలను జరపవచ్చునని అట్టి విషయాలనుగూర్చి తాము పూర్వం విధించివున్న నిర్బంధాలనుగూడా ఇప్పుడు తొలగించామని ఆయన నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

ఇప్పుడు నిర్బంధాలను ఈ విధంగా తొలగించినప్పటికీ ఆయన ఇంకా స్వతంత్రుడు కాలేదని, ఇంకా దిగ్బంధనమే వున్నట్లే అర్థం అని విషయం దుర్లభ వ్యాఖ్యానిస్తున్నారు పాక్ ప్రభుత్వం ప్రస్తుతం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ను రావల్ పిండిలో పర్యాటకులు భవనంలో బంధించి వుంచింది

గవర్నరు దంపతులు

కర్నూలు, ఫిబ్రవరి 17: ఆంధ్ర గవర్నరు శ్రీ సి. ఎమ్ త్రివేది, ఆయన పత్ని శ్రీమతి కుసుమ్ త్రివేదీగారలు సోమవారం సాయంకాలం ఈ పట్టణంలోని విక్టరీ టాకీస్ లో "జ్యోవాడేస్" అనే సినిమాచూచారు ఆ సినిమాహాలు యజమాని ఎ సుబ్రహ్మణ్యం చెట్టిగారు గవర్నరు దంపతులకు స్వాగతమిచ్చి తూలదండలు వేశారు. స్వ వి

వెనుకబడినదేశాలకు రష్యా సాంకేతిక సహాయం

40 లక్షల రూబుల్స్ కేటాయింపు

కొలంబో, ఫిబ్రవరి 16: వెనకబడివున్న దేశాలకు సాంకేతికమైన సహాయాన్ని చేకూర్చడానికి తాను రష్యా 40 లక్షల రూబుళ్ళ ధనాన్ని సమితి పరంగా పుంపబడటానికి ఇచ్చగిస్తున్నట్లు అయితే ఈ గడ్డాన్ని, ఇంకో ధనంలోకి ఇంకో ధనంలోకి మార్చరాదని, దీన్ని ప్రత్యేకం సాంకేతిక సహాయం నిమిత్తమే వినియోగించాలని షరతులు పెట్టిందని సమితి సాంకేతిక సహాయ నిధి పాలకసంఘం ప్రతినిధి పర్ అలెగ్జాండర్ ఫార్బ్ హార్ నేడు ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశంలో చెప్పడిచేశారు

ప్రస్తుతం ఈ విషయాన్ని గురించి సమితి ప్రధాన కార్యదర్శి రష్యాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని, ఈ సహాయాన్ని ఎటా వినియోగానికి తార్చవచ్చో రష్యాతో కలసి ఆలోచిస్తున్నారనిగూడా ఆయన ఈ సభవారికి తెలియజేశారు.

ఇండియా ప్రతినిధి శ్రీ సి కే దేశాయ్ మాటాడుతూ రష్యా ఇంతవరకు ఇట్టి సహాయాలకు దగినదానిగా పడడం ఎమిటోగా వున్నా, ఇప్పుడు ఇట్లా ఈ ప్రాంతం దేశాలకు సహాయం చేయడానికి ముందుకు రావడం ముదావహమైన విషయం అని ఉగ్గడించారు. ఇట్టి మాతిన విధానాన్ని అనుసరిస్తున్నందుకు రష్యాకు అభినందించారు

రష్యా ప్రతినిధి మెస్సి కోల్ మాటాడుతూ ఆసియా దూర ప్రాచ్య దేశాలు అన్ని దేశాలతోనూ సమానస్థాయిలో, పరస్పరం సంతృప్తికర్హే విధంగా పరస్పర వాణిజ్య సంబంధాలు పెట్టుకోవాలని ఒక అమెరికా మార్కెటు మీద ఆధారపడితే కొంపలు మునిగిపోతాయని తిరిగి ఆసియా దేశాలను హెచ్చరించారు. అమెరికా చేసే సహాయం షరతులతో గూడిన సహాయం అని హెచ్చరించారు అమెరికా ప్రతినిధి ఇది చాలా దుష్టమైన దండయాత్రి లాగా వున్నదని అమెరికాకు అట్టే ఆలోచన లేదేమో లేదనిపిస్తున్నది. కాని మెస్సిగారు పీలోను, ఇండోనేషియా ఉదంతాలను ఉదహరించి, ఇక కూర్చో అన్నట్లు అమెరికాప్రతినిధికి జవాబు చెప్పారు వైదాకు నిరుపయోగ ఎటుమతి చేస్తే, మీకు ఇస్తున్న సహాయాన్ని ఆపివేస్తామని అమెరికా పీలోను, బర్మాను, ఇండోనేషియాను బెదిరించింది ఇందులో అసభ్యం ఎక్కువ వుందాకే అన్నారు.

అమెరికావారు చేసే మిలటరీ సహాయం, కీలక సహాయాలను గురించి, అవి ఎట్లాంటివో మేము ఏమి అనడం గూడా అవసరం ఇండియా ప్రధాని ఏమంటున్నారో పరిశీలించండి అని యా అధిపతులలో ఒకరు అని మెస్సికోల్ అన్నారు.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ మాఘ శు॥ ప్రథమ 1954 సం॥ ఫిబ్రవరి 18 గురువారం శు॥ ప్రథమ రా 2-20 శుభ మా 4-15 వర్జ్యం రా 1-1 ల 2-46 కు.

బ॥ ద్వితీయ ఫిబ్రవరి 19 శుక్రవారం శు॥ ద్వితీయ తె 4-18 పూర్వ సా 6-8 వర్జ్యం రా 2-29 ల 4-15 కు

ఆంధ్రపత్రిక

మంచి లేఖనము మొదలించిన పత్రికల యధ్రియము శత మనంబున కగి ఆ కొరంతను నవీకరించుటకి కరాయణము పరమపరమ్మతపరమం కెంపో (మహాపరమము)

శ్రీ విజయ సం॥ మాఘ శు॥ ప్రథమ

గురువారం

మద్యనిషేధము-మంత్రివర్గము

"త్రాగుడు దురలవాటుకు బలి కావడానికి సిద్ధమైన దేశానికి సర్వనాశనంతప్ప మరొక విధమైన భవిష్యత్తు లేదు మహాపాత్రమాజ్యాల వినాశనానికి ఈ దురలవాటు మూలకారణమైందని దర్శిత్రి ఘోషిస్తున్నది శ్రీ కృష్ణుని యాదవ వంశము ఈ దురలవాటుకు లోనై సర్వనాశనమైంది. రోము పతనానికి ఈ పైశాచిక దురభ్యాసంకూడా యథాశక్తి తోడ్పడిందనుట నిర్వివాదం" మద్యపానాన్ని ఎందుకు నిషేధించాలో వివరిస్తూ జాతి పితి మహాత్మాజీ చేసిన హెచ్చరిక ఇది. మద్యపానం కేవలం ఒక దురలవాటు వంటిదికాదని, అదొక విషవ్యాధి అని గాంధిజీ అభిప్రాయం కనుక ఈ విషవ్యాధినుండి "రోగపీడితులైన" వారిని వెంరక్షించడం ప్రభుత్వ, సమాజ విధ్యుక్త ధర్మమని గాంధిజీ ఉద్ఘాటించారు ఆంధ్ర ప్రభుత్వం నియమించిన విచారణసంఘంవారైనా మహాత్ముని మాటలను శాసనరూపేణ రాష్ట్రం అంతటా మద్యపాన నిషేధం అమలులో వున్నది. ఈ కార్యక్రమం జయప్రదం అయిందా కాలేదా అన్న ప్రశ్నకు సమాధానాన్ని స్థాలీపులాక న్యాయంగా ఇవ్వడానికి ప్రయత్నించడం ఎంతమాత్రం సబబుగాదు ఇంత ప్రధానమైన సమస్యకు పరిష్కార మార్గం అన్వేషించడానికి పూనుకున్న వారుమద్యనిషేధం అమలులోవున్న అన్నిప్రాంతాలనూ స్వయంగా చూచి వివరాలను సేకరించడం అవసరం రామమూర్తి కమిటీవారు అట్టి చేయలేదు వారా విధంగా అన్నిజిల్లాలనూ పర్యటించి సమగ్రమైన విచారణ జరుపదలచినప్పటికీ, ప్రభుత్వం పెట్టిన గడువులోపున అట్టి విచారణ ఒక్కజిల్లాలోనైనా పూర్తిచేయడం సాధ్యంగాదు మూడు వారాల్లో ఇంతి ప్రధానమైన సమస్యను విచారించి కమిటీవారు తయారు చేసిన నివేదిక ఆధారంగా మంత్రివర్గం త్వరపడి ఎట్టి నిర్ణయానికి రాదనే మా విశ్వాసం కాకూడదని మంత్రివర్గానికి మా విజ్ఞప్తి

మద్యపాన నిషేధం రద్దుకు కాంగ్రెస్ బాధ్యత వహించవలసి అసెంబ్లీ కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్పష్టం చేశారు మంత్రివర్గం మద్యనిషేధాన్ని రద్దు చేయాలని తీర్మానించలేదు మంత్రివర్గంలో కాంగ్రెసుకారు నిల్గురు కాంగ్రెసేతరులు ముగ్గురుకు మాత్రమే వున్నారు కనుక మంత్రివర్గం, కమిటీవారి సిఫార్సులు ఏవిధంగా వున్నప్పటికీ మద్యనిషేధాన్ని రద్దుచేయుదు కాని అసెంబ్లీలో కాంగ్రెస్ ఎక్కువానికి మెజారిటీ లేదు కాంగ్రెసేతర పక్షాలన్నీ మద్యనిషేధాన్ని రద్దుచేయాలనే కోరుతున్నవి కనుక 'మద్యనిషేధం' పైనే మంత్రివర్గ భవిష్యత్తు ఆధారపడివున్నట్లున్నది మంత్రివర్గంవారు 'ఆత్మ' రక్షణార్థం మద్యపాన నిషేధాన్ని రద్దు చేయడనే మాయమ్మకం గాంధీజీ ఉద్ఘాటించినట్లు, మద్యపానం వల్ల దేశంయొక్క, జాతియొక్క ఆత్మే నాశనమౌతున్నప్పుడు, ఆంధ్ర మంత్రివర్గం ఆత్మరక్షణార్థం జాతి ఆత్మను నాశనం చేయుదనే మా విశ్వాసం వదవులను వదలివేయడమూ, మద్యపానాన్ని ప్రవేశపెట్టడమూ అన్నప్రశ్న ఉత్పన్నమైనప్పుడు, ఆంధ్ర మంత్రులు వదవులనే వదులుకొందురనిఆశిస్తున్నాము

మద్యపాన దురభ్యాసాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వాలు సర్వశక్తులా కృషి చేయాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నది రాజ్యాంగంలోని ఈ సూత్రాలకు శాసనాధికారం లేకపోవచ్చును కాని ప్రభుత్వం తన విధానాలను ఏ సూత్రాలపై, ఏ సిద్ధాంతాలపై ఆధారపడి వుండాలో రాజ్యాంగం నిర్ణయించింది ఆ ఆదేశాలను అమలు జరపడంలో, ఆ సూత్రాలను అనుసరించి విధానాలను నిర్ణయించడంలో విలంబనజరుగవచ్చును కాని ఆ సూత్రాల ప్రకారం ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆ కార్యక్రమాన్ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమేఅవుతుంది. మద్యపాననిషేధం విచారణ కమిటీవారి నివేదికపై ఆంధ్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికివచ్చేముందు ఈ విషయాలన్నింట్నీ శ్రద్ధగాగమనించవలసుంటుంది

ముషీరాబాదు గ్రామ పరిశ్రమల కేంద్రం కొత్తవిభాగానికి ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 16 :— ముషీరాబాదులోని గ్రామ పరిశ్రమల శిక్షణకేంద్రంలో మూడోగ్రామగ, తొళ్ళపడును, కొగిలం తయారీలతో కూడిన గ్రామ పరిశ్రమాభివృద్ధి విభాగానికి వాణిజ్య, పరిశ్రమలమంత్రి విశ్వనాథరావు విద్యాలంకారుగారు ఇవాళ ప్రారంభోత్సవం జరిపారు.

1 39,458 రూ॥ ల ఖర్చుతో కూడిన ఈ కేంద్రం మొన్నటి 1953 అక్టోబరు నుంచి భాగంచేయబడింది పాంశేరిక శిక్షణ, ఉత్పత్తి, పరిశోధనలు, చేత, ఎల్లిక, ఉన్నివడుకు, కంబళ్లకు చేత, బుట్టల అల్లిక, లక్కపని మొదలైన వాటిలో పాంశేరిక సహాయం ఇత్యాదులు ఈ కేంద్రంయొక్క ముఖ్యమైన పనులు.

ఈ గ్రామపరిశ్రమలు, వృత్తి విద్యలలో పాలొంటున్నవారు పామాన్యంగా, ప్రత్యేక శిక్షణతోపనిని ఇండ్లు పిడిచినట్లే ప్రమేయానికి సమ్మతించరు కాబట్టి వారికి వారివారి యిండ్లవద్దనే తగిన పాంశేరిక సహాయం ఇస్తిండడానికి పారిశ్రామిక బోధకులతో కూడిన సంచారదళాలను పంపించే ప్రతిపాదన కూడ ఒకటి ప్రభుత్వంవారి ఆలోచనలో నున్నట్లు మంత్రి విద్యాలంకారుగారు చెప్పారు

వస్తువుల నాణ్యం బాగాఉండి మంచిమన్నికకూడ కలిగివున్నట్లయితే ప్రభుత్వం తప్పకుండా గ్రామపరిశ్రమల వస్తువులను కొనగలరనికూడ ఆయన చెప్పారు

వాణిజ్య పరిశ్రమల డైరెక్టరు విద్యాసాగరుగారు కేంద్రంయొక్క కార్యకలాపాలను వివరించారు డెప్యూటి డైరెక్టరు ఆర్ వి రావుగారు మంత్రిగారిని వీలుచుకొనివెళ్లి కేంద్రంలోని అన్నిశాఖలనూ చూపించారు

వాణిజ్య, పరిశ్రమల డెప్యూటి మంత్రి నియాపాతుప్ప, పబ్లిక్ వర్క్స్ ఎం ఎస్ రాజలింగంగార్లుకూడ ఈప్రారంభోత్సవానికి హాజరైనారు

ఆంధ్రరాష్ట్ర బంజరుభూముల సహకార, కృషిపరిశ్రమల సంఘం ఈనెల 21వ తేదీన, శ్రీ ఎన్ పి, కెంగర్లాయబాయుడు (ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరుగుతుంది.

ఆర్డినెన్సులు చేయటంలో ప్రభుత్వ ధోరణి

ప్రజాసభల్లో విమర్శలకు మంత్రుల సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16। పార్లమెంటు ఒక సమావేశం ముగిసి మరొక సమావేశం ప్రారంభమయే మధ్యకాలంలో ఆర్డినెన్సులు జారీ చేయటం ద్వారా ప్రభుత్వం రాజ్యాంగ సంకల్పాలకు విఘాతం కలిగించి, పార్లమెంటు ప్రతిష్ఠను కించపరిచిందని ఇవ్వాళ ప్రజాసభలో అన్ని పక్షాల వారూ విమర్శించారు

ఈ విషయమై డాక్టరు లంకసుందరం, డాక్టరు అర్కాటు కృష్ణస్వామి రెండుగంటల ఇర్పము లేవదీశారు ఆ చర్చలోనే ఈ విమర్శ వచ్చింది చర్చ ప్రారంభంలోనే ఆర్థిక మంత్రి చింతామణిదేశముఖ్ చర్చ అవధులను పరిమితం చేయాలని స్పీకరును కోరగా అయన వ్యతిరేకంగా నిర్ణయించారు ప్రతి ఆర్డినెన్సు మంచి చెడ్డలనుగురించి తాము చర్చకు దిగజాలంటూ ఈ ప్రతిపాదన ఆర్డినెన్సులు చేసి విషయములో ప్రభుత్వ అధికారాలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యను ముందుకు తెచ్చింది, సభ్యులు ఈ సమస్యను పార్టీ దృక్పథాలనుంచి కాక పంప్రదాయాలు ఏర్పరచే పాధారణ దృక్పథంనుంచి దీనిని పరిశీలించాలని స్పీకరు అన్నారు

డాక్టరు కృష్ణస్వామి చర్చను ఉపక్రమిస్తూ, పార్లమెంటు గతసమావేశం ఈ సమావేశం మధ్యకాలంలో ప్రభుత్వం 7 ఆర్డినెన్సులు జారీ చేసిందనీ, అంటే బగటున వారాని కొక ఆర్డినెన్సు జారీ అయిందనీ, ఈ మూలంగా ప్రభుత్వం ఈనిధి హక్కు అధికారాలకు తీవ్ర విఘాతం కలిగించిందనీ అన్నారు వీటిలో ఒకటి ప్రతికాపట్టం కాలాన్ని పొడిగించేది ఇది నాలా వివాదాస్పద మైనట్టిదికూడా దీనిని పొడిగించటానికి చెప్పిన కారణాలు పార్లమెంటు సమావేశం ముగిసిన తర్వాత అనూహ్యంగా వచ్చిపడ్డవి కావు చాలాకాలంనుంచీ వున్నవే అటువంటివానిని హోంమంత్రి సభ ముందు పెట్టకపోవటం ప్రమాదకరం అని నేను అనుకోను. కాలాలకి అ ప్రకారం చేశారంటూ ఇటా రాజ్యాంగరీత్యా అనవసరమైన 'అజాంతరస్థితి' ఈ తిప్పాట్లు అయిపోయి, పార్లమెంటు ఎందుకూ కొరగాకుండా పోతుంది. కనుక పార్లమెంటు ఏ ఆర్డినెన్సు విషయంలోనైనా సభ దానిని మంచిచెడ్డలను విరిచ్చించాలి.

కృష్ణస్వామి మరోసారి ప్రతికాపట్టాన్ని గురించి ప్రస్తావించినప్పుడు ఆర్థికమంత్రి ఈ విధమైన చర్చ, ఆర్డినెన్సు బిల్లురూపంలో సభ ముందుకు వచ్చినప్పుడు చేయటం ఇంకా ఉచితం అవుతుందా అన్నారు దాని మీదట స్పీకరు ఒకముఖ్య రాజ్యాంగ సమస్యను ముందుకు తెచ్చిందని వుద్దేశంతో తామా ప్రతిపాదనకు అనుమతి ఇవ్వామనీ, ఒకదానాన్ని ఉదాహరణలతో సమర్థించుకోవలసివున్నప్పుడు ఏదో ఒక ఆర్డినెన్సు ప్రసక్తి లేకుండా వుండటమెట్లా? తమకు తెలియటం లేదన్నారు.

ఒక కాంగ్రెస్ సభ్యుడు రాష్ట్రపతి రాజ్యాంగాన్ని పాలం తిమకగల అధికారాన్ని చెలాయించి నప్పుడు అధ్యాంతరం ఎందుకు తెప్పాలనీ, ప్రతి ఆర్డినెన్సు మంచిచెడ్డలనుగురించీ, అవసరా అవసరాలనుగురించీ ముందు రాష్ట్రపతి తృప్తిపొందాలని రాజ్యాంగంచెబుతున్నదనీ అన్నారు దానికి జవాబుగా, రాష్ట్రపతి రాజ్యాంగ బద్ధుడైన రాష్ట్రపతి అనీ, అయన ప్రభుత్వసలహా ప్రకారంచే వ్యవహరిస్తారనీ, కనుక రాష్ట్రపతి తృప్తిపొందారంటే, ప్రభుత్వం తృప్తిపొందిందన్న మాటేనని, ఆరీత్య ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఈసభకు వున్నదనీ స్పీకరు అన్నారు అంతే కాక, ఇది పార్టీ సమస్య ఎంతమాత్రం కాదనీ, సభలోని అందరూకూడా, ప్రభుత్వానికున్న ఆర్డినెన్సులు చేసే అధికారాన్ని ఇప్పటివలెనే చెలాయించాలా నిర్వచ్చువా అన్న దానిని గురించే ఆలోచించవలసి వుందనీ కూడా అన్నారు

తర్వాత కృష్ణస్వామి మరోసారి ప్రసంగిస్తూ, కుంభిమేలాకు సంబంధించిన ఆర్డినెన్సుమీదా పెర్కొని ప్రభుత్వము చేయదలిచే ఆర్డినెన్సుల మంచిచెడ్డలను విరిచ్చించేందుకు స్పీకరు అధ్యక్షతనిమ సభ్యుల ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు

డాక్టరు లంకసుందరం ఆర్డినెన్సులను జారీచేయటం, రాజ్యాంగంకోరుతున్నట్లు అవాంతరి పరిస్థితులు ఏర్పడినందువల్లకాక, ప్రభుత్వానికి కాపన ప్రణాళిక లేనందువల్లమాత్రమే జరుగుతోందన్నారు ప్రొఫెసరు హెచ్ ఎన్ ముఖర్జీ ప్రభుత్వం ఈ అధికారాన్ని చాలా ప్రమాదకరంగా కైలాయిస్తోందన్నారు. ప్రభుత్వం జరిగిన దానికి విచారం వెలబుచ్చి, ఇకమీదట కాపనప్రణాళికను జాగ్రత్తగా ఏర్పరచుకోవాలన్నారు

మరికొందరు మాట్లాడాక ఆర్థిక మంత్రి దేశముఖ్ లేచి నిలుచుని, సభకు విరక్తిమ్యం చేయాలని ప్రభుత్వానికి వుండటంకాదనీ, ప్రతివిషయం ఎట్లా పరిణమిస్తుందో ముందే అది వూహించలేక పోవటమనీ, పైగా పరిపాలనా సంబంధమైన అలజడ్యాలు, ముందేమి జరుగుతుందో వూహించడంలో సభ్యులు పాలుపడుతున్నారనీ అన్నారు అందుచేత ప్రతిసందర్భంలోనూ వివరాలు తెలుసుకుండా వారహంమీద ఇది ఇట్లా జరుగుతోందనటం సాధ్యంకాదన్నారు

హోంమంత్రి కట్టూ తాము పార్టీ పరపడవలసిందేమీ లేదనీ, తమ అంతరాత్మ విమర్శకంగా వున్నదనీ, పత్రికాదిట్టం కాలపరిమితిని పొడిగించే బిలును డిసెంబరులో సభలో ప్రతిపాదించే టప్పుడే బిల్లును ఆమోదించటం జరగలేదు కనక, ఆర్డినెన్సు జారీ చేయబడుతుందని చెప్పకే చెప్పామని అన్నారు ఈ ప్రభుత్వమే కాదు మరే ప్రభుత్వమూ కూడా రాష్ట్రపతికి ఏదైనా ఆర్డినెన్సు చేయాలని సలహాఇచ్చే తన బాధ్యతను ఇతరులకు పంచదని ఖండితంగా చెప్పారు

రాజ్యాంగం చెపుతున్న దేమటంటే పంట పే దర్శ తీసుకోవలసివచ్చినప్పుడు ప్రభుత్వం చర్యతీసుకొని, పార్లమెంటు సమావేశం కావటంలోపే ఆర్డినెన్సును సభ్యులకి విచారించాలని దానిని కావాలి పే సభ్యులు విరాకరించవచ్చు దానిపై ఏవిధంగా నైనా ప్రభుత్వాన్ని అభిశంసించనూ వచ్చు అందుచేత ప్రభుత్వానికి ఇట్టి అధికారం లేదు రాదు ఇవి పార్లమెంటుకే వుండాలంటే రాజ్యాంగాన్ని సవరించాలి అనికట్టూ అన్నారు

ఇటువంటి ప్రతిపాదనలపై చర్చ జరిగి పిటింపు జరగదు ఈ చర్చ సభ్యులు రాష్ట్రాలమంత్రి ప్రతిపాదించిన 'కే' తరగతి రాష్ట్రాల (సవరణ) బిలును చర్చకు తీసుకోవటానికి సమ్మతించారు ఇప్పటి చట్టంప్రకారం వ్యవహరించటంలో ఈ రాష్ట్రాలకు కనిపించిన లోపాలను సవరించటమే దీని లక్ష్యం.

రాజ్యసభ ఇవ్వాళ కొన్ని రకాల బందులను నిరోధించిన ప్రకటనలపై అడుగు అజ్జలకలిగి వుంటానికని ఆరోగ్యశాఖమంత్రి ప్రతిపాదించిన బిలును ఆమోదించింది. డిప్యూటి హోంమంత్రి ప్రతిపాదించిన కలుపు బోడిన ప్రాంతాల (శాసనాల) బిల్లుపై చర్చ జరుగుతూండగా సభ రేపటికి వాయిదాపడింది

కెన్యా గవర్నరుకు శ్వేతజాతి హెచ్చరిక

దేశీయులపట్ల ఉదారంగా వుంటున్నాడని ఆరోపణ

నైరోబీ, ఫిబ్రవరి 16 : కెన్యాలో శ్వేతజాతివారిలో అతివాదులు గవర్నర్ సర్ చార్లెసును స్వయంగా వెళ్ళి కలుసుకొని, మువ్వు రాజీనామా ఇచ్చి పో" అని హెచ్చరించారు. ప్రస్తుతం న్యాయవ్యవహారాల సభ్యుడుగా ప్రభుత్వంలో పనిచేస్తున్న జాన్ వాట్సు గూడా తొలగింపబడవలసిందని కోరారు

ఈ అతివాదులు గవర్నరును ఎమర్జెన్సీ వ్యవహారాలమీద చర్చిస్తామన్న మిషమీద కలుసుకొని ఈ కూటలు చెప్పారు. ఎమర్జెన్సీ వ్యవహారాలలో సువ్వు పక్షంలో కొలుపేవాళ్ళు పొమ్మనిచెప్పారు తాము కోరినట్లు ఆఫ్రికన్‌ల ఆందోళనను నిష్పక్షంగా ప్రకటించి నొక్కి చేయకపోవడం తప్పుగాబట్టి, న్యాయశాఖను చూస్తున్న వాట్సు 'తొలగించేయ్యి' అని చెప్పారు ఈ చెదిరింపులకు లొంగి పోరింగ్ ఇప్పుడు వాట్సు ఇంకా బలవ రాజ్యానికి ట్రాన్స్ఫరుఅయ్యేటు చూడ్డానికి ప్రయత్నించేస్తున్నట్లు కూడా తెలుస్తున్నది

ఈ విధంగా కెన్యాలో తెల్ల వాళ్లల్లో ఒక తీవ్రపరిస్థితి ఏర్పడ్డం చూచే బ్రిటిష్ వలసవలసుల మంత్రి లిటిల్ టన్ కెన్యాకు వస్తున్నాడు ఈ యన దీన్ని పద్దుబాటుచేయడం కోసం ఫిబ్రవరి మూడవవారంలో ఇక్కడకు చేరుకోవచ్చు వస్తున్నాడు.

మిషనరీబళ్లపై మావ్‌మావ్‌ల దాడి

ఇది ఇట్లావుండగా మావ్‌మావ్ వారు నేడు ఎంబు రిజర్వులో మిషనరీ హాకాలలమీద దాడులు చేసి, దాదాపు 9 బడులను తగలపెట్టినట్లు బ్రిటిష్‌సైన్య కార్యాలయం నేడు ప్రకటించింది. ఇతర ప్రాంతాలలో దౌర్జన్యవాదులు కొంతమంది హోంగార్డులను చంపినట్లు, బ్రిటిష్‌సైన్యాలు కొంతమంది ఆఫ్రికన్‌లను చంపినట్లు కూడా ఈ ప్రకటనలో వుంది హత్యలు చేసినట్లు ఆలోచించి కెన్యా ప్రభుత్వం నేడు ముగుసు కైకుయు తెగ ఆఫ్రికన్‌లను ఉరితీసింది

కౌంటర్‌బరీ ఆర్చిబిషప్పు ధర్మోపన్యాసం

లండన్‌లో కాంటర్‌బరీ ఆర్చిబిషప్పు చర్చి అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ కెన్యాలో మిషనరీలు మహాఘనకార్యాలు చేస్తున్నారని పొగడ్తలకు పూనుకున్నారు దక్షిణ ఆఫ్రికాలోను కెన్యాలోనుగూడా మిషనరీలను రాజకీయాలలో ముడిపెట్టకోవద్దని తాముకోరామని ఆయన వివరించారు

పశ్చిమ జర్మనీతో ఇండియా వర్తక సమాధానం

బాన్, ఫిబ్రవరి 16 : ఇండియా ప్రభుత్వంపశ్చిమజర్మన్ ప్రభుత్వంతో ఒక వర్తక సమాధానాన్ని కుదుర్చుకొని నేడు దానిమీద సంతకాలు చేశాయి. ఇది 1954 ఫిబ్రవరి 1 నుంచి 1955 జనవరి 31 దాకా అమలులో వుంటుంది

ప్రత్యేక వివాహాల బిల్లు

సెలెక్టు కమిటీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ప్రత్యేక వివాహాలబిల్లును పరిశీలించడానికి గాను సెలెక్టు కమిటీ వారికి ఇచ్చిన సమయాన్ని 1954 మార్చి 31 దాకా పొడిగించడానికి పార్లమెంటు రాష్ట్రసభవారు నేడు ఆమోదించారు

సెలెక్టు కమిటీ వారికి ఇచ్చిన ఈ సమయాన్ని పొడిగించవలసిందని, ఇప్పటికేవారు రిపార్టు సమర్పించే పని ఈ బిలును పరిశీలించి వున్నారని, అయినా ఇంకా పరిశీలించవలసిన అంశాలు ఎన్నో మిగిలివున్నాయని, అందుకు ఈ గడువు పొడిగింపు అవసరమని న్యాయ మంత్రి శ్రీ సి పి బిశ్వాస్ సభవారికి విన్నవించారు

ప్రతిపక్ష బెంచీల్లో శ్యామ్యా విస్టు వర్గానికి నాయకుడైన శ్రీ సుందర్యయ్య ఈ మార్చి ఏప్రిల్ సమావేశం అనంతరం జరిగే పార్లమెంటు సమావేశాలలో సెలెక్టు కమిటీ వారి నివేదికను చర్చకు తీసుకు రాగలమని హామీ ఇస్తే, న్యాయమంత్రి సూచనను ఆమోదించడం సబబేనన్నారు

ఈ సెలెక్టు కమిటీలో సభ్యురాలుగా వున్న డా॥ సీతా పరమానంద్ హిందూకోడ్ బిలుసుగూర్చి, వివాహ విడాకులు బిల్లును గూర్చి కూడా ఒక సెలెక్టు కమిటీని ప్రభుత్వం నియమించే తము ఈ పొడిగింపుకు అంగీకరించగలమని అన్నారు

ఈ తీర్మానాన్ని ఓటుకు పెట్టేప్పుడు గూడా డా సీతా పరమానంద్ ఈ పొడిగింపుకు అనుకూలంగా ఓటుచెయ్యలేదు సభాధ్యక్షులు డా రాధాకృష్ణన్, ఈ కమిటీలో సభ్యులు ఈ పొడిగింపుకు ఓటు చేయక పోవడం విచిత్రం అన్నారు

ఇండోచైనాలో అమెరికా విధానం

సెనేట్ కమిటీ సంప్రదింపులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 16 : ఇండోచైనా యుద్ధంలో అమెరికా అనుసరించవలసిన విధానాన్ని గురించి సెనెట్ విదేశ వ్యవహారాల కమిటీ నేడు సెనెటర్ హోవర్ సలహాదారుతో సంప్రతింపులు జరుపుతున్నది అమెరికాను పెద్దయుద్ధంలోకి ఈడవకుండా ప్రయత్నము గెలిపించే మార్గాలను వీళ్లు వెతుకుతున్నారు

ఇండోచైనాలో ఫ్రెంచి విజయం పట్ల కాంగ్రెసు నాయకులు చాలా విచారం వెలుబుచ్చారు అమెరికా చివరికి ఆయుద్ధంలో దిగబడుతుందేమోనని ఆందోళన పడుతున్నారు

అయితే ఈవిడాది ఫ్రెంచి బలగాలకు 100 కోట్ల డాలర్ల సహాయం చేయాలనికూడా ప్రతిపాదనలు వస్తున్నవి

ఇండోచైనాలో వివిధ రంగాల్లోను ఫిశరపోరాటాలు చెలరేగినట్లు ఉభయ పక్షాల ప్రకటనలు తెలియజేస్తున్నవి

లువాంగ్ పరిసరాల్లో పోరాటం

లావోస్ రాజధానికి మైళ్ల దూరంలోవున్న విన్నా అనే పట్టణాన్ని తిరుసేనలు ఆక్రమించుకున్నవని, ఎన్నో అయుధాలను, సామగ్రినీ వదిలి పెట్టి ఫ్రెంచిసేనలు పారిపోయినవనీ విట్టేక్ రేడియో నేడు ప్రకటించింది.

ఫ్రెంచి రక్షణ మంత్రికి ఆహ్వానం

ప్రస్తుతం ఇండోచైనాలో పర్యటిస్తున్న ఫ్రెంచి రక్షణ మంత్రి జనరల్ నవారు వాషింగ్టనుకు అక్కడి పరిస్థితులపై సంప్రదించుటకు రావలసిందని అమెరికా ప్రభుత్వం ఆహ్వానించినట్లు నేడు పారిస్‌లో అధికారులు వెల్లడించారు అయితే అయన ఫ్రెంచి మంత్రివర్గానికి అక్కడి పరిస్థితులను వెంటనే తెలియ జేయవలసి వున్నదికనుక, ఆయన బదులుగా ఫ్రెంచి యుద్ధ కార్యాలయాధిపతి జనరల్ ఎలీ న్యూయార్క్ వెళ్లవచ్చునని వారు సూచించారు

అమెరికా సైనికోద్యోగుల భావన

ఇండోచైనా సైనిక పరిస్థితి పంతృప్తికరంగానే ఉన్నదనీ, పిట్మిక్ దండయాత్రలు పైకి పటాటోపంగా కనిపించేవేగాని, నిజంగా ఫలితం లేనివనీ అమెరికన్ అగ్రసైనిక నాయకులు సెనేట్ విదేశ వ్యవహారాల కమిటీకి హామీ ఇచ్చారని నేడు తెలియ వచ్చింది అమెరికన్ యుద్ధ శాఖాధిపతి ఎడ్మిరల్ రాడ్ ఫర్డ్ వీరికి ఈ హామీని ఇచ్చారు

చైనా విమానాల ప్రయోగం వదంతులు

ఇండోచైనా పరిహద్దుల వెంట చైనా జెట్ ఫైటర్లను, బాంబర్లను చేర్చిందని హానోయ్‌లో వదంతులు బయలు దేరినట్లు వార్తలు వచ్చినవి అధికార వరాలు వీటిని ధృవపరచలేదు కాని, జాగ్రత్తకై విమానశ్రయాలను దగ్గర విమాన ధ్వంసక శిరంకులు పెంచాల్సిన్నటగా, హైఫాంగ్-హానోయ్ మార్గాన్ని బలపరచటం మొదలైన చర్యలు తీసుకోబడుతున్నవి

బెరిన్ పరిధూర్తి అయే లోపల, చైనా విమాన బలాలు తోడ్పాటు కలిగించుటకు అవకాశం లేదని భావించబడుతున్నది.

బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మెవిరమణకుప్రయత్నం

కరువుభత్యం హెచ్చించటానికి ప్రభుత్వ నిర్ణయం : అల్లర్లలో 5 గురి మరణం

కలకత్తా, ఫిబ్రవరి 17 : ఎనిమిది రోజులుగా జరుగుతున్న పెకండరీ స్కూలు టీచర్ల సమ్మెను విరమింపచేయటానికి ఈ ఉదయం మరోప్రయత్నం ప్రారంభమయింది ముఖ్యమంత్రి బి సి రాయ్ విన్న శాసనసభలో మాట్లాడుతూ అర్థిక సంబంధించినదనీ ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్లకు నెలకి రూ 17-80 కరవుభత్యంగా ఇవ్వటానికి ప్రభుత్వం నిశ్చయించిందని తెలిపారు. ఇతర (అనెయిడెడ్) స్కూళ్ళ టీచర్లకిచ్చే అడ్‌హాక్ కరువు భత్యాలను రూ. 5/-ల నుంచి రూ 10/- లకు పెంచటమ మత్రుతుందనీ హామీ రాయ్ ప్రకటించారు

ఇవ్వాళటి పరిష్కార ప్రతిపత్తిం ఈ ప్రకటనల ప్రాతిపదికపైనే జరుగుతున్నది కాంగ్రెసు పక్ష ప్రధాన విప్, ఆరోగ్యశాఖకు చెందిన ఉపాధ్యాయ ఎం ఎల్ ఎ ఒకామె, అఖిల బెంగాల్ టీచర్ సంఘ కార్యాలయానికి వెళ్ళారు. దర్శ ప్రాద్దున పూర్తి కాలేదు మధ్యాహ్నం జరగవచ్చునని అయితే, ఈ విషయమై ఏ నిర్ణయం జరగటానికైనా ముందు అరెస్టు చేసిన టీచర్లను విడుదల చేయాలని తాము కాంగ్రెసు ప్రధాన విప్‌కు తెలియచేశామని టీచర్ల సంఘాధ్యక్షుడు అన్నారు

రాజధానికి నడ్డ తిష్ఠవేసిన టీచర్ల రెండవసుమారు సుమారు 30 మంది నిన్న ఇవ్వాళ పొద్దున కస్టడీలోకి తీసుకున్నారు నిన్న ప్రొద్దున 244 మంది టీచర్లను అరెస్టుచేశారు కాసేపట్లో శాసనసభాధివేశనంబద్దకు ఊరేగింపులు, ప్రదర్శనాలూ ఏమీరాకుండా నివారించేందుకు ప్రభుత్వం 144 వ సెక్షన్‌ను అమలుజరపడంలో నగరంలోశాంతి అల్లరులు చెలరేగాయి పోలీసులు లాఠీలు, టియర్ గాస్ షెల్లులు ఉపయోగించవలసి వచ్చింది సుర్రపు కాలు పోలీసులు ఈఅల్లర్లను అణచటంలో పాల్గొన్నారు ఈగలభాలో మొత్తం రేగుడు మరణించారు 60 పైచిలుకుమంది గాయపడ్డారు పోలీసులకు సహాయంగా సైనికులను కూడా పంపారు. 144 సెక్షన్ ను నగరమంతటికీ వర్తింపచేశారు అల్లర్లలో ప్రభుత్వబస్సులు 6 తగలబెట్టబడినవి 20 వరకూ పట్టుపడినవి జనం పూలు మొదలుకూడా పడ్డాయి 44 మంది అరెస్టు చేశారు సైనికులు రంగంలో కి రావటంతో అర్ధరాత్రి వేళకు పరిస్థితి శాంతిపడింది. ఇవ్వాళ ట్రాములు, బస్సులు నడవటం లేదు కొంతమేర హార్తాళ్ళు కూడా జరుగుతోంది. ప్రధాన స్థలాలలో సైనికులు కాపలాకాస్తున్నారు వీధి మొగదిలల్లో బాయోధ పోలీసుగస్తీ ఏర్పాటు చేశారు.

నిన్న ఢిల్లీలో రాజ్యసభలో ప్రశ్నలకాలానంతరం కమ్యూనిస్టు సభ్యుడ్డొకాయన ఈ సమ్మె విషయం ప్రస్తావించి, దేశంలోని విద్యావేత్తలందరినీ ఆందోళన పరుస్తున్న ఈ విషయంలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. సభాధ్యక్షుడు రాధాకృష్ణన్, ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమనీ భారత ప్రభుత్వానికి సమాచారం ఏమైనా తెలిస్తే తప్పక సభకు తెలియచేస్తారను కొంటామనీ అన్నారు

బెంగాలుకు చెందిన 6 గురు పార్లమెంటు సభ్యులు నిన్న ఢిల్లీలో విద్యాశాఖ ఉపమంత్రిని కలుసుకొని సమ్మె విషయంలో ప్రభుత్వం తెలివిగా వంటకి చర్య తీసుకోవాలని కోరారు

ముగ్గురు ఎం ఎల్ ఏ, ల అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 16 : ముగ్గురు పశ్చిమబెంగాల్ శాసనసభ్యులు, వామపక్ష బాయకులు, పెడిక్కడ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టుచేయబడ్డారు శ్రీమతి మణికుంతిలా కేల్ (కమ్యూన్), డా॥ కాజాయ్ భట్టాచార్జీ (ఫార్వర్డ్ బ్లాక్) శ్రీ జ్యోతిష్ చంద్ర జోర్దార్ (పోపులిస్టు రిపబ్లిక్స్)

ఎసెంబ్లీదగర జరగబోయే ప్రదర్శనల సందర్భంలో ఈ అరెస్టులు జరిగినవి ఎసెంబ్లీ కమ్యూనిస్టు నాయకుడు జ్యోతిబాసు మొదలైన వామపక్షాల నాయకుల ఇళ్లు కూడా పోలీసు చేయబడినవి

శాసనసభాభవనంలో సభ్యునికి విడిది

కలకత్తా, ఫిబ్రవరి 16 బెంగాల్ శాసనసభలో మొదటిసారి కొత్తసంప్రదాయం ఏర్పరచబడింది స్పీకరు ఒక సభ్యునికి, పోలీసులచే అరెస్టుచేయబడకుండా శాసనసభా భవనంలోనే వుండేటంగుకు అనుమతిఇచ్చారు

శాసనసభ ఈ మధ్యాహ్నం సమావేశమైనప్పుడు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు జ్యోతిబాసు, ఈ బడ్జెట్ సెషన్స్ అయినంతరం తమను సభాభవనంలోనే వుండనివ్వకపోవచ్చని స్పీకరును అర్థించారు ఈ వుదయం కాలగ్గంటల ప్రాంతాల అరెసువారంటు వున్నుకొని పోలీసులు తమ

విశాలాంధ్రనిర్మాణానికి బద్ధకంకణులు కావాలి

ఆంధ్రలో ప్రాంతీయ తత్వ నిర్మూలనకు ఇదేమార్గం: శ్రీ ఎం. కె. వి. రెడ్డి ఉద్బోధ

రాయలసీమ ప్రజాపరిషత్తు మహాసభలో అధ్యక్ష, ఆహ్వాన సంఘాధ్యక్షుల ప్రసంగాలు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కడప, ఫిబ్రవరి 17: "ఆంధ్రలో తలయెత్తిన ప్రాంతీయ తత్వాన్ని రూపుమాపుటకు విశాలాంధ్ర స్థాపనే పరిష్కారమైనది అందుకు ఆంధ్రులందరూ బద్ధకంకణులు కావాలి" అని నేడిక్కడ జరిగిన రాయలసీమ ప్రజాపరిషత్తు మహాసభకు అధ్యక్షతవహిస్తూ, శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారు ఉద్బోధించారు.

ఆంధ్రులలో అనైక్యతవల్లనే, మద్రాసులో ఆంధ్రులు చాలధైర్యముతో, కాపాడుకున్నారని భావించిన ఆంధ్రులు ఇప్పుడు ఆ మద్రాసులోనే ఆందోళన జరిగిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ వుండట మెచ్చుకోతగ్గది. ఆంధ్రదేశములోని అన్ని ప్రజాసంఘస్థలవారూ, ఆంధ్రప్రభుత్వము భాషాసమస్య విచారణ సంఘంపై ఒత్తిడితీసుకొనివచ్చి బళ్ళారి సమస్య పునర్విచారణకు పచ్చేటట్లు చూడాలని ఎలాంటిత్యాగానికైనా సిద్ధపడి బళ్ళారిని ఆంధ్ర రాష్ట్రంలో చేర్చేంతవరకూ పోరాటం సాగించాలని హెచ్చరించారు.

రాయలసీమ అభివృద్ధి విషయం ప్రస్తావిస్తూ పండితులతో పాటు పీఠాధిపతులు కూడా నిర్మించాలని రాయలసీమలో ఖనిజపరిశోధన జరిపి ఏయే పరిశ్రమలను స్థాపించుటకు వీలుంటుందో నిర్ధారణ చేయాలని, తక్షణం ఇనుము, సిమెంటు రంగుల ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ఆంధ్ర ప్రభుత్వానికి సూచించారు.

అధ్యక్షోపన్యాసం పూర్తిపాఠం

ఆంధ్రరాష్ట్రావతరణ అవతరణజయంతి సమస్త ప్రజలకు రాయలసీమ మహాసభ పక్షాన శ్రీ పొట్టి శ్రీరాములగారి అఖండ త్యాగఫలితంగా ఆంధ్రుల యొక్క చిరకాల వాంఛితమైన ఆంధ్ర రాష్ట్రము లభించినది జాతియొక్క క్షేమానికై ఆత్మార్పణం చేసిన అమరజీవికి నమోవాకము లర్పిస్తున్నాను.

రాయలసీమ-ఉత్తర జిల్లాల మధ్యవున్న విభేదాలు సమసిపోవటానికి మనం నిష్కపటతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించుకోగలిగినాము అర్థిక, రాజకీయ, సైద్ధాంతిక రంగాల్లో మనకు బడిన ఈ రాయలసీమయొక్క అభివృద్ధికై రెండు సంఘములు పోర్చేటు కార్యక్రమాన్ని పొగిస్తూ వచ్చినాయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత రాయలసీమ పెద్దలు పూనుకొని నిష్కపటతో పటిష్టమైన ఒకే సంఘాన్ని నియమించటం మంచిదని రాయలసీమ మహాజనపథి, మహాపథి సంయుక్తంగా సమావేశమై పరిస్థితులను దీర్ఘంగా ఆలోచించి అచిరకాలంలో ఇట్టి మహాసభను జరుపటం ముదావహం మీరందరు శాస్త్రి అభిప్రాయమునుండి విన్న మహాసభికుడు అధ్యక్షుడు మలంకరించుటకు కోరి నందుకు నాకు మీకెంతైనా కృతజ్ఞుణ్ణి

ఈ రాయలసీమ పరిస్థితి యొక్క ప్రత్యేక లక్ష్యం రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి మాత్రమేనని అందరూ గమనించాలి కాని ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టాలని మాత్రం కాదు. ఆంధ్రులలో వికసిస్తున్న బాధనకు ఈ పరిస్థితి అన్నివిధాల కృషి చేయగలదని నేను హామీ ఇస్తున్నాను పవిత్రమైనట్టి శ్రీ బాగ్ ఒడంబడికను మన్నిస్తూ శ్రీ ప్రకాశం శ్రీ కృష్ణమాచారి ప్రభృతులు రాయలసీమలో ఆంధ్ర రాజధాని నెలకొల్పేందుకు తోడ్పడినారు వారికి అందుకు సహకార మొసంగిన పార్టీలు జిల్లాల రాజకీయపక్షులకు కృతజ్ఞతాధాలు

విశాలాంధ్ర ఆవశ్యకత

మన ముందున్న విశాలాంధ్ర సమస్యను గురించి కేంద్ర ప్రభుత్వంవారు మన్నాధికార విచారణ సంఘాన్ని నియమించటం చేత మనకుంతా తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం కల్గింది. ఇప్పుడు యేర్పడిన రాష్ట్రం శాశ్వతమైనదేనని మనకు తోచదు ఈ ప్రాంతీయ తత్వాన్ని మన ఆంధ్రలో రూపుమాపాలంటే అందుకు ఒక విశాలాంధ్ర స్థాపనే పరిష్కారమైనది అటు హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణము మన రాయలసీమ, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ లలోని తెలుగు ప్రాంతాల్నికూడా మనం కలుపుకొన్నట్లయితే మన గ్రామాంధ్రరాష్ట్రం భారతదేశంలో రెండవ పెద్దరాష్ట్రంగా ఏర్పడి భారత రాజకీయాల్లో ప్రముఖపాత్ర వహించగలదు అందుకు కందరు ఇప్పటినుంచే కంకణబద్ధులు కావాలని ప్రార్థిస్తున్నాను

ఆంధ్రజాతిలో పుండినట్టి అనైక్యత, తత్కారములవల్లనే బళ్ళారి మైసూరు రాష్ట్రానికి చెందవలసివచ్చింది. మద్రాసునుకూడా పోగొట్టుకున్నాము. ఈ సంఘటన ఆంధ్రజాతికి ఒక మాయని మచ్చవంటిదని విన్నవిస్తున్నాను. బళ్ళారితాలూకా, పట్టణం తక్షణచర్యలు తీసుకోవాలని మనవి

రాయలసీమలో ఖనిజ పరిశోధన-పరిశ్రమల అభివృద్ధి

దాదాపు 68,000 చ॥ మైళ్ళు విస్తీర్ణం గల ఆంధ్రదేశంలో భూగర్భ పరిశోధన 20,000 చ॥ మైళ్ళవరకే జరిగింది రాయలసీమ ఖనిజాలకు కొదవలేదు, యీ ప్రాంతాన్ని అంతా భూగర్భ పరిశోధన చేయించి, తేలిపోయే ఖనిజాలకు అవసరమైనట్టి భారీ పరిశ్రమలూ నెలకొల్పి ఇక్కడ స్థాపించాలి అందులో పక్షణమే ఇనుము, సిమెంటు, రంగుల ఫ్యాక్టరీలను ఎంతో మాత్రం ఆలస్యంలేకుండా ఆంధ్ర ప్రభుత్వం స్థాపించేందులకు ఉపక్రమించాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రభుత్వందగ్గర ధనంలేదని మనకు తెలుసు అలాంటి పరిస్థితుల్లో కేంద్రం యొక్క సహాయాన్ని పొందటం గాని, లేదా మరే అవసరమనిపిస్తే విదేశాలు పెట్టుబడుల్ని గాని ఆహ్వానించి పరిశ్రమలు ఇక్కడ నెలకొల్పితే రాయలసీమయొక్క భావి భాగ్యోదయానికి ఎంతో ఉపయోగకరం కాగలదు

రాయలసీమలో వ్యవసాయాభివృద్ధి కావాలన్నా, పారిశ్రామికాభ్యుదయం పొందించాలన్నా హైడ్రో ఎలెక్ట్రిసిటీ యొక్క అవసరం మెంతైనా వున్నది అందుకుగాను రెండుమూడు పంపత్సరాలలో పూర్తికావాల్సిన తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిసిటీని బాధ్యమైనన్ని ప్రాంతాలకు పంపిణీ చేయడమే కాక, నీటి కొరత ప్రాంతాలు మూలంగా ఉత్పత్తి కావాల్సిన 1,25000 కిలోవాట్లు ఎలెక్ట్రిసిటీలో రాయలసీమలో అవకాశమున్నంత మేరకు కర్మాగారాలు కలిగించి, రాయలసీమ ఖనిజాన్ని శాస్త్రీయంగా ఈ ప్రాంతం మరల అభివృద్ధి చేయటానికి ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతున్నాను

వ్యవసాయదారుల సౌకర్యంకొరకు వారు పండించే పంటలకు వీలుగా సరియైన ప్రతిఫలం చెల్పించుటకు వీలుగా పశాలలో విక్రయశాలలు ఎక్కడకక్కడ జరిగేటట్లు చూడటమేగాక, వ్యవసాయదారుల సంఘాలను, మార్కెటింగ్ సొసైటీలను ప్రభుత్వం ప్రోత్సహించవలసిన గోరుతాను అటువంటి కడపజిల్లా రాజంపేట, కోడూరు ప్రాంతాలలో అధికంగా పండు తూంటే ఫలములకు దేశంలో మంచిమార్కెట్టు వచ్చేందులకు అవసరమైన చర్యల్ని ప్రభుత్వం తీసుకొని అప్రాంతాలకు అర్థికాభివృద్ధికి పూనుకోవటం కూడా ముఖ్యమని నాకనిపిస్తుంది.

శ్రీ వెంకటేశ్వర కళాశాల

ఆంధ్రప్రభుత్వంవారు ఇటీవల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని తీర్మానించడం ప్రశంసనీయం అందుకు కారణమైన మంత్రివర్గ సభ్యులకు మన కృతజ్ఞతను తెలియపరచడం అవసరం కొంతమంది కావిద్వత్సాధనకు రాజకీయ దురభిప్రాయాలు అంటగట్టి ఈవిశ్వవిద్యాలయాన్ని రేపిడెన్షియల్ గా చేయాలికాని అనుబంధ కళాశాలలు కలదిగా చేసేందుకు వీలులేదంటున్నారు ఒకభావప్రాంతానికి రెండు విశ్వవిద్యాలయాలు లుండటము చేది అవసరంకాదు విస్తృతమైన తెలుగు గడ్డలో ఒకే ఆంధ్ర విశ్వకళాపరిషత్తు కార్యభారమంతా మోసేర్పాటుంటే అంతే సులభ మేమీ కాదు అందుచేత తిరుపతిలో స్థాపింపబోయే విశ్వవిద్యాలయాన్ని అనుబంధ కళాశాలలు కలదిగానే చేస్తూ పెట్టుకుపట్లాను కూడా దీనికి చేర్చి విద్యావిషయకంగా వెనుకబడివున్న ఈప్రాంతాలలో వైజ్ఞానికాభివృద్ధి కలిగించేందుకు ప్రభుత్వం పూనుకోగలదని నాకున్నవము.

ఇటీవల కరువులతో చితికిపోయిన రైతు కుటుంబాలపై సానుభూతితో ప్రభుత్వం ప్రవర్తించాలని కోరుతున్నాను

ఉపన్యాసం ముగించే ముందు ఈ సంస్థ ఆంధ్రదేశంలో విశ్వసితను పొందించి, సమగ్రాంధ్ర నిర్మాణానికి పూనుకోగలదని ఆశిస్తున్నాను రాయలసీమ వాసుల క్షేమానికి అవసరమైన చర్యలు తీసికొని, మన రాంధ్రలు ప్రభుత్వం యొక్క దృష్టిని ఆకర్షించేట్లు చేయుటకే ఈ పరిషత్తు ఏర్పాటా ఇటువంటి సమావేశాలు జరగకలదని తెలుస్తున్నాను ఇది రాయలసీమకంతా ప్రాతినిధ్యం వహించగల ఏకైక ప్రజాసంస్థగా పరిణమించాలి ముఖ్యంగా నిరక్షరాస్యులు కార్మికులు కృషి చేయుదుటుగాక!

మహాసభ అధ్యక్షులు శ్రీ యం. కె. వి. రెడ్డి

బి సి రెడ్డిగారి స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బి సి రెడ్డిగారు ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ, రాయలసీమ మహాసభ, రాయలసీమ మహాజనపథి రెండునీకు మైత్రి ఒకే సంస్థగా అవతరించుటకు గల కారణాలు వివరించారు

లోగడ యీ రెండు సంఘాలకు ఉన్న విభేదాలు, 1953 అక్టోబరు 1 నుండి అంగా ఆంధ్ర రాష్ట్రావతరణ తిదాదిగా బాధాపూసమసి పోయినవని, రాజధానినగర నిర్ణయంలో పోదరాంధ్రులు చూపిన హృద్దపరిత్యాగమువల్ల, యీ రెండు సంఘములలో యింకనూ ఏకాభిప్రాయ గొప్ప భేదములున్నప్పటికీ అవి పూర్తిగా తొలగిపోయినవని, యీ రెండు సంఘాలు ఏకమవడానికి ప్రధానంగా రాజధాని సమస్యయే కారణమని శ్రీ బి సి రెడ్డిగారన్నారు రాజధాని రాయలసీమ నుండి కదలింపబడేరోజునుండా ఆయన హెచ్చరించారు.

రాయలసీమ అభివృద్ధికరమైన మీకు కావలసినది రాజధానితో పనియేమి అని కొందరు వేసే ప్రశ్నలకు సమాధానంగా ఆయన అన్నారు: "కొందరు శ్రీబాగ్ ఒడంబడికపట్ల ప్రదర్శించుచూపుచున్నవైఖరి, ముఖ్యముగా యిటీవల వారు రాజధాని విషయంలో చేసిన రభస, రాయలసీమ ప్రాంతీయుల విషయంలో చూపుతున్న అనాదరణ, రాయలసీమవారు రాజధాని కోరుటకు ముఖ్య కారణము. ఇటీవల పార్టీలకు సమీపంగా కలిగిన జాతుండి రాజధానివిషయం దూరముగానున్నచో రాయలసీమ అభివృద్ధికి యేమాత్రమూ అవకాశము ఉండదు అను సహేతుకమైన భయాందోళనలు మమ్మల్ని బాధిస్తున్నవి రాజధాని మధ్యస్థానంపంపబడి, మంత్రులు, శాసనసభ్యులు పెద్ద పెద్దప్రభుత్వోద్యోగులు ఎల్లప్పుడు మధ్యతిరుగాడు తున్నప్పుడు మా దౌర్భాగ్యము, మా కష్టము చాలా కాలము మమ్మల్ని బాధించలేవు అని మనస్సుకు అదికాక రాజధాని మధ్య ఉన్నప్పుడు దానికొరకై వివిధ రూపాల అభివృద్ధికార్యక్రమములు విధిగా చేయవలసి ఉండును."

రాజధానిపరుస్థ విషయంలో తెలుగు దినపత్రికలు గ్రామ్యవృత్తితో రాయలసీమకు వ్యతిరేకంగా ప్రచారం జరిగిస్తున్నవని, రాయలసీమకు ప్రత్యేకంగా తెలుగు దినపత్రిక ఉండుట అవసరమని, ధనవంతులకు రాయలసీమ పోదరులు దినపత్రిక స్థాపింపగడుంగ వలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ ప్రజాపరిషత్తు ఆశయాలను వివరిస్తూ, దీనికి రాజకీయపు రంగులేమీ లేవని, రాయలసీమ అర్థిక పాంఫిక - వైజ్ఞానిక అభివృద్ధికొరకు మాత్రమే తన సర్వశక్తులూ వినియోగించాలని తెలియజేశారు

విశాలాంధ్ర నిర్మాణావశ్యకతను గురించి శ్రీ బి సి రెడ్డిగారిలా వివరించారు:

"ప్రస్తుత యేర్పడిన రాష్ట్రమునకు చాలా కాలమునకు గాని అర్థిక స్థోమతి ఏర్పడదు అందువలన ఏకాభిప్రాయతో కేంద్రంనుంచి లభించు ధనసహాయం మించి, వినుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అలోచనాయం లభించదు తత్ఫలితంగా బహుకాలమునకు గాని వినుకబడిన వారుమగా ఉండవలసివస్తుంది ప్రస్తుతరాష్ట్రమునకంటే దాదాపు రెండింతల పైకాల్యాయుకలిగిన విశాలాంధ్ర యేర్పడిన పిదపనే, అర్థికాభివృద్ధి కలిగిన రాష్ట్రపై వినుకబడిన ప్రదేశముల అభివృద్ధికి తగు సహాయమివ్వగల స్థితిలో నుండగలదు అంతేగాక విశాలాంధ్ర నిర్మాణంవల్ల రాష్ట్రము అంతయూ అభివృద్ధిచెందగల అవకాశములు ఉండును ఈ కారణాలవల్ల, యితర కారణాలవల్ల పశ్చాత్పరిశాలాంధ్ర నిర్మాణము, సర్వాంధ్రులకికి ముఖ్యాతిముఖ్యమైన విషయము కావున త్వరలో రానున్న విశేషాధికార సంఘం ముందు మన మెల్లరము ముక్తకంఠంతో విశాలాంధ్ర నిర్మాణము వెంటనే కావలయునని వాటిచెప్పవలెను అవైక్యతవల్ల మద్రాసు, బళ్ళారి పోగొట్టుకొన్నాము ఇకనైనా, ఐకమత్యంతో ప్రవర్తించి, పోగొట్టుకొన్న ప్రదేశములు రాబట్టుకొనుటకై పట్టుదలతో పాటుపడు దాము రాయలసీమను ఉద్యమంకండి శాశ్వతముక్తి కలుగజేయుటకు, గండికోట ముక్కలను ప్రాజెక్టులకు ప్రథమస్థానము వస్తవలెనని, అవి పూర్తియగువరకు యితర ప్రాజెక్టులకు తిలపెట్టకూడదని ప్రభుత్వానికి సూచించారు.

రాయలసీమ భూగర్భ పరిశోధన జరిపించాలని, రాయలసీమ కొక రేడియో కేంద్రము స్థాపించవలెనని, శ్రీ రెడ్డి గారు సూచించారు.

ఉపాధ్యాయులవుద్యోగవిరమణ వయస్సు పరిమితి 60 కి పెంచాలి

మాధ్యమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మహాసభ తీర్మానాలు

విజయవాడ, ఫిబ్రవరి 15: ఉపాధ్యాయుల వుద్యోగవిరమణ వయస్సు 60 సంలకు పెంచాలనీ, తరిపోయే జీతం పుచ్చుకునే ట్యూషనులు చెప్పరాదన్న నిషేధం విధించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ యిరవై ఆరు కె వి వి హిందూ హైస్కూలులో యీనెల 18 న జరిగిన ఆంధ్ర మాధ్యమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు. విద్యావిషయిక కమిషన్ నివేదికపై ఉపాధ్యాయులకు సూచించుటకు వీలు సమావేశ పైవారు

శ్రీ యం వరదరాజులు రావుగారు ప్రతినిధులకు స్వాగతమిస్తూ కమిషన్ నివేదిక స్వేచ్ఛాభిరితిలో మాత్రమే ఓద్యావిధానమును సూచించిందని పేర్కొన్నారు గోదావరి డివిజను, సూర్యేళ్ళ యిస్ ప్రెస్టరు శ్రీ వి. వారయణరెడ్డిగారు సభను ప్రారంభిస్తూ ప్రస్తుత విద్యావిధానం, కమిషన్ నివేదికలకుగల కారణిత్యం వివరించారు పాఠశాలల్లో పౌరపత్వపు కార్యక్రమాల ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

స్థానిక కళాశాల ప్రిన్సిపాలు శ్రీ యం రా ఘ వా చారిగారు ప్రారంభంలో అధ్యక్షత వహించారు. గుంటూరు హిందూ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వి సుబ్బారావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో విద్యాప్రమాణంలో తగ్గుదల, మాధ్యమిక పాఠశాలల స్థాయిని పెంచి ఇంటరుపరీక్ష తీసివేయడం గురించి వచ్చిన ప్రతిపాదనను తెలియజరచారు. కళాశాలల్లో ఎక్కువగా మెదటి గ్రూపులో చేరే విద్యార్థులు చేరడం, పీడన ప్రధాన స్థానాలు పంపాదించిన వారు ఇంజనీరింగు, మెడికల్ కోర్సులలో చేరుతున్నారనీ అయితే విద్యార్థులు అధ్యాపకులను అనుసరించి చేరుతున్నారనీ కనక ఈ సూచన అమలుపరిస్తే ప్రమాణం ఇంకా పడిపోగలదనీ హెచ్చరిస్తూ ఇంటరు తీసివేయడంవల్ల అనేకమంది నిరుద్యోగులు కాగల ప్రమాదంకూడ కలదన్నారు పాంశికవిద్య అభ్యసించడంవలే విద్యార్థులకు పరిపూర్ణ ప్రమాణం వుండదన్నారు.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి రంగారావుగారు పంచవర్ష ప్రణాళిక పథకం గురించి ప్రసంగించారు

శ్రీ అన్నపూర్ణయ్య శాస్త్రిగారు ప్రసంగించిన పిదప మధ్యాహ్నం తరిగి - సమావేశం జరిగింది. శ్రీ డి సుబ్రహ్మణ్యం (ఏలూరు) పైన్న విషయాలలో ప్రమాణాలు తగ్గిపోవడం నివారించాలని శ్రీ ఎస్ వి. కృష్ణరావు (గూడూరు) గారు ఎస్ టి జి పరీక్షా పాఠ్యాంశాలు గణితం, పంచ్చాంగం గురించి వరుసగా మాట్లాడారు

చేసినటివంటి అనంతరం కమిషన్ నివేదికపై శ్రీ టి ప్రకాశం దర్పను ప్రారంభించారు పథకాలు కమిషన్ సిఫార్సులను అంగీకరిస్తూ వాటిని త్వరలో అమలు జరపాలని కోరారు.

తీర్మానాలు

అర్హతగల అధ్యాపకులు లేరన్న విషయం ఆధారంగా చేసుకుని స్థూలంగా కోర్సుప్రాయి పెంచడంలో ఆలస్యం చేయరాదనీ, ఉపాధ్యాయుల వుద్యోగ విరమణ వయస్సు పరిమితి 60 సంలకు పెంచాలనీ, ప్రతి సంవత్సరమూ ఉపాధ్యాయులందరునూ, ముఖ్యంగా 40 సంలకు లోపు వారిని మాత్రమే పాఠాలు చెప్పేటట్లు నిర్ణయించాలనీ కూడ తీర్మానించారు

విజయవాడలోని ఆంధ్ర వ్యాయామ కళాశాలకు పూర్తి ఆర్థిక సహాయం చేయాలని అభ్యర్థించారు ప్రధానోపాధ్యాయులకు కనీసం 400-25-600 (గ్రేడు) ఉండాలని సూచించారు.

ఉపాధ్యాయుల ప్రావిడెంటు ఫండు, పెన్షన్, యితర సౌకర్యాల విధానం, గురించి కమిషను చేసిన సూచనకు తమ హర్షం ప్రకటించారు పెలవుల బంధనలు అన్ని విద్యా సంస్థల్లో సూ ఒకే మాదిరిగా ఉండాలని కోరారు

అధికారులకు ప్రధానోపాధ్యాయుల అకౌంటు పరీక్షలు సరిగా ఒక వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించారు

స్పెయిన్‌లో అమెరికా యుద్ధ స్థావరాలు

విమానాశ్రయాల కోసం 13½ కోట్ల డాలర్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 16:— స్పెయిన్‌లో విమానాశ్రయాల నిర్మాణంకోసం మొదటిభాగంలో 18 కోట్ల 60 లక్షలడాలర్లు పైగా వినియోగించ టానికి అమెరికా విమానశాఖ ఆలోచిస్తున్నట్లు కాంగ్రెసు ఉపసంఘం ఒకటి నేడు వెల్లడించింది

ఫ్రాన్కో పనిపాలనలో ఒక అమెరికన్ సబ్మరీన్ రక్షక సబ్మరీన్ కాగదానిని ముంచివేసిన వదంతులు వ్యాపించినవి ఏటిని అమెరికన్ నావికదళ కార్యాలయం ఖండించింది

అమెరికా అటంబాంబులతో కాని మరేరకమయిన అయుధాలతో కాని పోరాడేందుకు సిద్ధపడాలని నావికాదళ సన్నద్ధతాధిపతి ఎడ్మిరల్ కార్నీ నేడు కోడ్ విలెండ్ లోని నావికాదళ కళాశాలలో కూట్లాడుతూ హెచ్చరించారు. క్షయ్యాస్త్రం దేశాలకు అంకుశలేని అంగబలం ఉన్నందువల్ల అంకుశకాని తన పాదబలంపై తిని వెంచుకోవాలని అమెరికన్ భూసైన్యం సర్వసేనాని జనరల్ రిడ్జివే నేడు పారిజాతలో హెచ్చరించారు. 50 పైళ్లపైగా రేడియోద్వారా వడిచే ఎగిరకాంబులు ఇప్పుడు అమెరికాకు ఉన్నవని అయన తెలియజేశారు

రష్యా సైనికబలం

పోలియట్ యూనియన్ సైనిక బలం నిలకడగానున్నా 150 వేలు పెరిగి 4750 వేలు అయిందనీ, తూర్పు యూరప్ దేశాల బలంహుడా 120 వేలు పెరిగి 1190 వేలు అయిందనీ బ్రిటిష్ రక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి బర్డ్ నేడు కామన్స్‌లో వెల్లడించారు

కేసరి హైస్కూలు వ్యాయామ పోటీలు

